ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 10-12-2025 పేజీలు : 09



# అలర్ట్‌గా ఉండాలి

- విస్తృత తనిఖీ లు చేపట్టండి
- ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకూడదు
- ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

6 లో..



# ష్..గప్ చుప్..



వరంగల్, డిసెంబర్ 9 : తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. రాజన్న వరంగల్ జిల్లాలో వారం రోజులపాటు పల్లెలో హెూరెత్తిన ప్రచారం ముగిసిపోగా, పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటుకు నోటుకు, ఇంటింటా మద్యం పంపిణీకి ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌తోనే మద్యం, విందులు నడుస్తుండగా తొలివిడత ప్రచారం ముగిసిపోవడంతో అభ్యర్థులు మద్యం, నగదు జాతర మొదలుపెట్టారు. ఓటుకు నోటుగా భావిస్తూ అభ్యర్థులు గెలుపు కోసం ఖర్చుకు వెనకాడడం లేదు. సర్పంచ్ అభ్యర్థులు రూ.వెయ్యి నుంచి రెండు వేల వరకు, వార్డు అభ్యర్థులు రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు పంపిణీకి ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చర్చించుకుంటున్నారు. ఇంటింటికి మద్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లుగా తెలుస్తోంది.



## అంబరాన్నంటిన పంబాఆరాట్ మహెూత్సవం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా పంబా ఆరాట్టు, జలక్రీడలు,మహా అన్నదానం

కేరళ సాంప్రదాయ పద్ధతిలో, అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంబ ఆరాట్ మహెూత్సవం

5 లో..

## సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్‌ను

# అధిక మెజార్టీతో గెలిపించాలి

ఏ నోటా విన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ గెలుపు ఖరారు

రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

3 లో..



ఏటూర్ నాగారం డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :

ఏటూర్ నాగారం మండల కేంద్రంలో నీ గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థినీ గుడ్ల శ్రీలత దేవేందర్ ను అధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాల ప్రజలు బీసీ బిడ్డ గుండ్ల శ్రీలత దేవేందర్ ను అధిక మెజార్టీ తో గెలిపించాలీనీ మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందిగ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలినీ రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్

## నెక్కొండ రాజకీయాలకు మరింత బలం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరిక



నెక్కొండ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ): నెక్కొండ మండల రాజకీయాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మండల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్ అధికారికంగా బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికతో నెక్కొండలో బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరింది. ఈ కార్యక్రమం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో జరిగింది. ఘటిక అజయ్ కుమార్ పార్టీ కండువాను కప్పుకుని బీఆర్ఎస్‌లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యారు. అజయ్ కుమార్‌తో పాటు అప్పలరావు పేట మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, శ్రీరంగం శ్రీనివాస్, రఫీ మరియు అనేకమంది ముఖ్య అనుచరులు, ఇతర పార్టీల నాయకులు సైతం బీ ఆర్ ఎస్ గూటికి చేరారు. మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్ చేరిక పార్టీ పటిష్టతకు దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఘటిక అజయ్ కుమార్ లాంటి అనుభవజ్ఞులైన నాయకులు పార్టీలో చేరడం శుభపరిణామమని, వారి సహకారంతో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఘటిక అజయ్ కుమార్ కూడా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ ముఖ్య కార్యక్రమంలో మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు అబ్దుల్ నబీ, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మాజీ సర్పంచ్ లు మాదసి అనంత లక్ష్మి రవి, బాధవత్ స్వరూప రవి, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి, కారింగుల సురేష్ గౌడ్, వాగ్య నాయక్, రామాలయ కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం, మాజీ ఉప సర్పంచ్ విరభద్రం, ఈదునూరి వెంకన్న, ఉళ్లేరావు ప్రభాకర్, పాషా, మాతంగి రాజు, ఇతర బీ ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్... లోకల్ అట్రాక్షన్ గా కొండా సురేఖ ఇందిరమ్మ చీర



వరంగల్ సిటీ, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్... గ్లోబల్ సమ్మిట్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్ గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టిన క్షణం మొదలు... అందరూ ఆత్మీయంగా ఆమెను పలకరించారు. తొలుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో తెలంగాణ తల్లి విగ్రహం లాంఛ్ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతి ఒక్కరూ సురేఖక్కు ఇందిరమ్మ చీర బాగుంది అంటూ కితాబిచ్చారు. అటుతర్వాత మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ విభాగానికి సంబంధించిన ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు. సమ్మిట్ తర్వాత వివిధ స్టాల్స్ ను పరిశీలిస్తున్న సందర్భంలో మంత్రి సురేఖతో... అందరూ సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపించారు. సురేఖమ్మ... ఇందిరమ్మ చీర అదుర్స్ అంటూ చెప్పుకొచ్చారు.

# ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన



గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 9: 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఓటు హక్కు వినియోగంపై మండలంలోని చెల్పూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాలతో ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై టి.ఎస్.ఎస్. కళాకారులు కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. కళాజాతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సందేశాన్ని అందించారు. ప్రతి అర్హత ఉన్న పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని, ఎన్నికలను నిర్దిష్ట నియమావళి ప్రకారం శాంతియుతంగా, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎస్ కళాకారులు మైసా ఎర్రన్న, దుప్పటి రవి, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, గడ్డం రజిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం వస్తున్న కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సునీత శ్రీనివాస్



గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 9: బస్వారాజుపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలని చింతకుంట్ల సునీత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యువతకు అవకాశాలు మహిళలకు భద్రత రైతులకు సాయం వృద్ధులకు ఆదరణ ప్రతి వర్గానికి చేయూత అందించే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి వారి ఏకైక ఎజెండాతో అభ్యర్థిగా బరిలో నిలిచానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో ప్రతి ఇంటికి చేరేలా చూస్తామని వెల్లడించారు. పంచాయతీ నిధుల పారదర్శక వినియోగం గ్రామం యువతకు క్రీడ వేదికలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళల కోసం ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించేలా అనేక అంశాలపై కేంద్రీకరించి పనిచేస్తానని తెలిపారు. గణపురం అభివృద్ధి కోసం వస్తున్న ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి చింతకుంట్ల సునీత శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# వైద్యాధికారులకు హ్యూమన్ పాపిలోమా - వైరస్ పై ఒక రోజు శిక్షణ

## - హాజరైన ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు జిల్లా లోని ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు,సూపర్ వైజర్స్,ఫార్మసీ ఆఫీసర్లకు హ్యూమన్-పాపిలోమా- వైరస్ - ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాల్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ నిరోధించడానికి, నూతనంగా కేంద్ర ప్రభుత్వం హ్యూమన్ - వైరస్ - వ్యాక్సిన్ ను ప్రవేశ పెడుతుందని,దీని వల్ల గర్భాశయ క్యాన్సర్ ను నివారించవచ్చునని,ఈ వ్యాక్సిన్ ను 14 ఏండ్లు నిండినబాలికలకువేస్తామని,ఎటువంటి దుష్ఫలితాలు,సందేహాలు, భయాందోళనలు ఉండవని, ఈ నూతన వ్యాక్సిన్ గురించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని వైద్యాధికారులకు,పర్యవేక్షణ గురించి వివరించారు.జిల్లా వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ..ఎడ్యుకేషన్ ఆశ్రమ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్,ట్రైబల్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో హ్యూమన్ ప్యాపిలోమాన్ వైరస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,ముందస్తుగా జిల్లా మండలాలలో టాస్క్ ఫోర్స్ మీటింగులను నిర్వహిస్తామని తెలిపారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ నాగ అనీష్ గర్భాశయ క్యాన్సర్ ఎట్లా వస్తుంది దానికి గల కారణాలు దాని నివారణకు హ్యూమన్ పాపులమన్ వైరస్ వ్యాక్సిన్ ఏవిధంగా పనిచేస్తుంది,దాని నిల్వ, వ్యాక్సిన్ ఇచ్చే విధానము మొదలగు విషయాలపై వైద్యాధికారులకు పర్యవేక్షకులకు,ఫార్మసీ ఆఫీసర్లకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్,ఎన్.ట స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్స్ సురేష్ బాబు,వెంకట్ రెడ్డి, ఫార్మసీ స్టోర్ ఇంచార్జ్ వినోదర్ డిఈఓ నిఖిల్ యాదవ్,జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పర్యవేక్షకులు,ఫార్మసీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 ( ప్రజాజ్యోతి) : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్,సీఈఓ జడ్పీ మాధురి షా, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్‌ను అధిక మెజార్టీ తో గెలిపించాలి

**ఏ నోటా విన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ గెలుపు ఖరారు**

**గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలిగ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలిఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుంది.అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లుడబ్బులు, మద్యానికి ఆశపడవద్దు.గ్రామాన్ని ఆగం చేసుకోవద్దు.**

**గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి**

**ఏటూర్ నాగారం గ్రామ పంచాయతీలో బీసీ బిడ్డ గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**





**ఏటూర్ నాగారం డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో నీ గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థినీ గుడ్ల శ్రీలత దేవేందర్ ను అధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాల ప్రజలు బీసీ బిడ్డ గుండ్ల శ్రీలత దేవేందర్ ను అధిక మెజార్టీ తో గెలిపించాలీనీ మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందిగ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలినీ రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలోనీ బస్ స్టేషన్ నుండి ఓడ గూడెం వరకు బారి ఊరేగింపుతో ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు . మహిళల నృత్యాలు. ప్రధాన రహదారుల్లో. ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ గెలుపు ముచ్చట్లే వినిపిస్తున్నాయి.మంత్రి సీతక్క . స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీబలపరిచినఅభ్యర్థులనుగెలిపించుకోవాలన్నారు.ఏట ూర్ నాగారం స్థానిక బీసీ బిడ్డ గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలీనీ స్థానిక ఏటూర్ నాగారం ప్రజలు నాయకులకు రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఏటూర్ నాగారం మండల కేంద్రంతో పాటు ఆయా ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్. వార్డు సభ్యుల ను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క మాట్లాడుతూ,గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, మంత్రి సీతక్క అందుబాటులో ఉంటారూ గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు. మంత్రి . సీతక్క దగ్గరకు రాలేరూని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబానికి మోకుదెబ్బ ఆర్థిక సహాయం

**ఖానాపూర్/నవంబర్ 9(ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామానికి చెందిన పూర్వ నర్సంపేట పట్టణం లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ లో(%ఎజుజ%-2004-06)చదివిన నారగోని సతీష్ గౌడ్ గుండెపోటు తో 29-11-2025 రోజు స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీ శే. సతీష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయలుసోమవారం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు నారాగోని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్ కారోబార్ మమ్మూరి మహేష్ గౌడ్ సోమ నర్సయ్య గౌడ్,



వళ్ళందాసు తిరుపతి గౌడ్, పెద్దిమల్ల సుధాకర్ గౌడ్ రేసు పెద్ద వెంకన్న గౌడ్, న్యాయవాది నారాగోని రమేష్ గౌడ్, సతీష్ గౌడ్ సోదరులు నారాగోని శ్రీనివాస్ గౌడ్, నారాగోని వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ ఉపసంహరణలు

## అభ్యర్థులకు గుర్తుల కేటాయింపులు

**కొడకండ్ల, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** మండలంలో స్థానిక సంస్థల సర్పంచుల పోటీల్లో నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం పూర్తి అయ్యింది. కొడకండ్ల మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు 61 మంది సర్పంచి అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 190 వార్డు స్థానాలకు గాను వార్డు 390 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 17 వార్డు లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. లక్ష్మక్కపల్లి సర్పంచ్ కు ముగ్గురు బరిలో ఉండగా, 8వార్డు లకు, 18మంది పోటిలో ఉన్నారు, రామన్నగూడెం లో సర్పంచ్ కు 3 మంది, 10 వార్డ్ లకు 21 మంది పోటీలో ఉన్నారు. బోడోనికుంట సర్పంచ్ కు నలుగురు, 08 వార్డులకు 13 మంది పోటీలో ఉండగా, మూడు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. పెద్దబాయి తండా సర్పంచ్ కి ఇద్దరు బరిలో ఉండగా, 8 వార్డులకు 17 మంది పోటీలో ఉన్నారు. ఒక వార్డు ఏకగ్రీవమైంది. రేగుల గ్రామ సర్పంచికి ఇద్దరు బరిలో ఉండగా 8 వార్డులకు 16 మంది బరిలో నిలిచారు. రేగుల తండా సర్పంచికి ఇద్దరు బరిలో ఉండగా 8 వార్డులకు 16 మంది పోటీలో ఉన్నారు. రామవరం సర్పంచ్ కి నలుగురు పోటీలో ఉండగా 12 వార్డులకు 24 మంది పోటీలో ఉన్నారు. పాకాల సర్పంచ్ కు ముగ్గురు పోటీలో ఉండగా, 10 వార్డులకు 19 మంది పోటీలో నిలిచారు. రామేశ్వరం సర్పంచ్ కి ముగ్గురు బరిలో ఉండగా 8 వార్డులకు 16 మంది బరిలో ఉన్నారు. మొండ్రాయి సర్పంచ్ కి ముగ్గురు పోటీలో ఉన్నారు 21 మంది పోటీలో ఉన్నారు. చెరువు ముందు తండా సర్పంచికి ముగ్గురు పోటీలో ఉండగా, 08 వార్డులకు 13 మంది పోటీలో ఉండగా మూడు వార్డులు ఏకగ్రీవమైనవి. గిర్ని తండా సర్పంచికి ముగ్గురు పోటీలో ఉండగా 8 వార్డులకు 14 మంది పోటీలో ఉన్నారు. నాలుగు వార్డులు ఏకగ్రీవమైనవి. మైదం చెరువు తండా సర్పంచికు ఇద్దరు పోటీలో ఉండగా 8 వార్డులకు 13 మంది బరిలో ఉన్నారు. నాలుగు వార్డులు ఏకగ్రీవమైనవి. నీలిబండ తండా సర్పంచుకు నలుగురు పోటీలో ఉండగా 8 వార్డులకు 23 మంది పోటీలో ఉన్నారు. ఏడునూతుల సర్పంచికి ముగ్గురు బరిలో ఉండగా 12 వార్డులకు 30 మంది పోటీలో ఉన్నారు. నర్సింగాపురం సర్పంచ్ కి నలుగురు పోటీలో ఉండగా 8 వార్డులకు 17 మంది పోటీలో ఉన్నారు. రంగాపురం సర్పంచ్ కి ఇద్దరు పోటీలో ఉండగా 10 వార్డులకు 22 మంది పోటీలో ఉన్నారు. కొడకండ్ల సర్పంచ్ కు ఐదు మంది పోటీలో ఉండగా 14 వార్డులకు 32 మంది పోటీలో నిలిచారు. హక్యతండ సర్పంచ్ కి ఇద్దరు బరిలో ఉండగా 8 వార్డులకు 16మంది పోటీలో ఉన్నారు. గుమ్ముల బండ తండా సర్పంచుకు ఇద్దరు బరిలో ఉండగా 8వార్డు లకు13 మంది పోటీలో ఉన్నారు. ఒక వార్డు ఏకగ్రీవమైంది. కడగుట్ట తండా సర్పంచ్ కు ఇద్దరు పోటీలో ఉండగా 8 వార్డులకు 16 మంది బరిలో ఉన్నారు . ఒక వార్డు ఏకగ్రీవమైనది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అదికారులు పోటీ చేసిన సభ్యులకు అదికారులు గుర్తు లు కేటాయించారు.

# మొదటి విడత ఎన్నికకి పక్కాగా ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** గురువారము



జరిగే మొదటి విడత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మొదటి విడత ఎన్నికల ఏర్పాట్ల మీద తహసీల్దార్, ఎంపీడీఓ లకు మంగళవారం గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పక్కాగా అన్ని ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బంది.మెటీరియల్ వెరిఫికేషన్ చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారంగా అన్ని తీసుకున్నాకనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ట్రైనింగ్ సెంటర్ ని కూడా పెట్టాలని, మాస్టార్ ట్రైనర్ లు పోలింగ్ అధికారుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. సర్పంచ్, వార్డ్ కి ఎన్నికల కి తగ్గట్టుగా బ్యాలట్ పేపర్ పంపిణి పక్కాగా జరగాలన్నారు. ప్రతీ బ్యాలట్ పేపర్ మీద ఆర్వో సంతకం ఉండాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియ పక్కాగా జరగాలని, ప్రతీ పోలింగ్ అధికారి తప్పకుండ ఐడి కార్డు కలిగి ఉండాలని, నిర్ణిత గడువులో వివిధ రకాల నివేదికలు ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తగు సౌకర్యాలు ఉండాలన్నారు. కౌంటింగ్ అయిపోయాక వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికని నిర్వహించాలన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకే ఎన్నిక సమయం ఉన్నందున వంద శాతం పోలింగ్ జరిగేలా గ్రామాల్లో టామ్ టామ్ వేపించి ఓటర్ల కు అవగాహన కల్పించాలన్నారు.

## నలుగురి అరెస్ట్ - రిమాండ్ కు పంపిన పోలీస్

**-మంత్రాల నెపంతో వ్యక్తి హత్య**



**పలిమెల డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో మంత్రాల చేస్తున్నాడు అనే నెపంతో వ్యక్తిని హత్య చేసిన కేసులో పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమ తల్లికి మంత్రాలు చేస్తూ ఆమె తరచూ అనారోగ్యపాలు కావడానికి కరణమౌతున్నాడని పంకెన గ్రామానికి చెందిన సోదరి బక్కయ్య (45), అనే వ్యకిని అదే గ్రామానికి చెందిన చిలుముల రాజయ్య (34), చిలుముల సంతోష్ (31)లు తమ బంధువులైన పాగే శ్రీనివాస్ (38) మరియు పాగే రామయ్య (40) అందరూ కలిసి నవంబర్ 25 రోజున సోదరి బక్కయ్య పై నలుగురు వ్యక్తులు విచాక్షణరహితంగా దాడిచేయడంతో చికిత్స పొందుతూ డిసెంబర్ 07 రోజున వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నందు బక్కయ్య మృతిచెందగా కేసునమోదు చేసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.దర్యాప్తులో భాగంగా నిందితులందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా హత్య చేసినట్టు అంగీకరించారని నిందితులను భూపాలపల్లి కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండ్ చేస్తూ కరీంనగర్ జైలుకు తరలించనైనదని పలిమేల పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, పలిమెల ఎస్ఐ రమేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే ఒక అవకాశం కల్పించండి

**సర్పంచ్ అభ్యర్థి మారపల్లి కవిత మల్లేష్.**



**టేకుమట్ల డిసెంబర్ 9 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని సోమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మారపల్లి కవిత మల్లేష్ గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఇంటింటి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.గత 20 సంవత్సరాలుగా ప్రజా జీవితంలోప్రజాక్షేత్రంలో పనిచేస్తున్నాను నాకు ఒక అవకాశం ఇచ్చి మీకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని అన్నారు.సోమనపల్లి గ్రామ ప్రజలు సుదీర్ఘంగా ఆలోచించి మంచి తీర్పు ఇవ్వాలని నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## ఏసియన్ త్రో బాల్ ఛాంపియన్షిప్ పోటీలో బంగారు పథకాన్ని సాధించిన రమాదేవి

**పర్వతగిరి,డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పోకల రమాదేవి ఇటీవల




శ్రీలంకలోని రత్నపురి లో జరిగిన ప్రథమ ఏసియన్ త్రో బాల్ ఛాంపియన్షిప్ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ అందుకున్నారు. గతంలో కోయంబత్తూర్, కాంబోడియాలో జరిగిన పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. చిన్నతనంలోనే పోలియోతో బాధపడుతూ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న సందర్భంగా బంధుమిత్రులు అభినందించారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి - ఎస్ఐ రమేష్

**పలిమెల డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో బాగంగా పలిమెల గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల పోటీపడే అభ్యర్థులకు ఎన్నికల అవగాహన సదస్సును మండల ఎంపీడీవో పవన్ అధ్యక్షతన నిర్వహించగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయవద్దని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి గొడవలకి పెట్టుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు



పోలీసులకు మరియు అధికారులకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పవన్, ఎస్ఐ రమేష్ మరియు పలువురు మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారుడు కొణిజేటి భిక్షపతి, రిటైర్డ్ ఏఈ చల్లా రాఘోత్తం రెడ్డి

**నెక్కొండ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):**
సర్పంచ్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కొణిజేటి భిక్షపతి, రిటైర్డ్ ఏఈ చల్లా రాఘోత్తం రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు బండారు పల్లి చెంచరావు, చల్లా నాగిరెడ్డి, కొంకాల కుమార్, పల్సం ముత్తయ్య, పలుసం నరసయ్య, సారయ్య, కొంకాల కుమార్, ఆగే సాంబయ్య, నాదెండ్ల ప్రసాద్ తదితరులు కూడా కాంగ్రెస్ గూటికి చేరారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్,



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మెరుగు ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, విజయ్ కొత్తకొండ గణేష్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, వెంకటేశ్వరరావు, మెట్టు నరసింహారెడ్డి, ఎండీ అమీర్, తాళ్లపల్లి చెన్నకేశవులు, తాళ్లపల్లి భాస్కర్, మధుకర్ రెడ్డి, చల్లా చందు రెడ్డి, దేనబోయిన విజేందర్, కక్కర్ల ఐలయ్య, ఈదునూరు దిలీపు, కందిక చెన్నకేశవులు, జండా రవి, వనం ఏకాంతం, రాజేష్, రామారపు రాము, బాల్య ప్రశాంత్, ముద్రబోయిన శ్రీకాంత్, గట్ల వరుణ్, రాసమల్ల రాజేష్, బండి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికార కాంగ్రెస్ కి ఓటెయ్యండి-మన గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కాండి

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. దిలీప్**

**వర్ధన్నపేట డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:**
మన గ్రామాభివృద్ధి మన చేతుల్లోనే ఉంది. అది మీరు వేసే ఓటు ద్వారానే సాధ్యమవుతుంది.కాబట్టి అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని ఓట్లు వేయాలి.అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందనియూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.దిలీప్ రాజ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండలంలోని కట్రీయాల గ్రామములో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి చోటే లు గ్రామములో కలియ తిరుగుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుల్తాన్ దర్గమ్మ ని పది మంది వార్డు సభ్యులను గెలిపించాలని కట్ర్యాల గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా దిలీప్ రాజ్, వెంకటయ్య,చోటే లు మాట్లాడుతూ,డబ్బు,మద్యానికి ఆశ పడి మన గ్రామమును ఆగం చేసుకోవద్దు , అభివృద్ధి సంక్షేమానికే పట్టం కట్టాలి- గ్రామాభివృద్ధికి తొడ్పడాలని ఓటర్లను కోరారు. మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది అభివృద్ధి సంక్షేమాన్నీ దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేయాలి గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి.ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం దగ్గరకు పోలేరు గ్రామములో ఏ రకమైన



అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదు బి.ఆర్.ఎస్%ఢ% బీజేపీ పార్టీల వారు చెప్పే మాయా మాటలు నమ్మి వారికి ఓటు వేస్తే గ్రామములో జరుగవలసిన అభివృద్ధి ఆగిపోతుంది కనుక దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేయాలి ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధి కి సంబంధించిన ఎన్నికలు,మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో నే,ఎక్కడ లేని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు 500 రూపాయల బోనస్,వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడింది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది.ఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి భానుప్రసాద్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్, మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,జిల్లా నాయకులు ఎండి వలి పాషా,శ్రీపాది సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయాల కుమార స్వామి, మండల నాయకులు కొండేటి మధుకర్. తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన పంబాఆరాట్ మహోత్సవం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా పంబా ఆరాట్టు ,జలక్రీడలు,మహా అన్నదానం**

**కేరళ సాంప్రదాయ పద్ధతిలో, అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంబ ఆరాట్ మహోత్సవం**

**నర్సంపేట పట్టణం పురవీధుల్లో ఊరేగింపు వేడుకగరుడపక్షి రూపంలో అయ్యప్ప స్వామి దర్శనం**

**పంబాఆరాట్ వేడుకల స్పెషల్ గా శబరిమలై మేల్ శాంతి శంకరన్ నంబూద్రితో పూజలు**

**సన్మార్గంలో అయ్యప్పదీక్షా మాజీ ఎమ్మెల్యే.**





**నర్సంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ) :** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలోని మణికంఠుడు ,శ్రీ ధర్మశాస్త అయ్యప్పకు చేసిన పంభాఆరట్,జలక్రీడ వేడుకలు అంబరాన్నంటాయి. కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో నిర్వహించే విధంగా అయ్యప్పస్వామికి జలక్రీడలను ఆడించారు.అనంతరం అష్టాభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. అష్టాభిషేకాలైనా నీరు,తేనె,నెయ్యి, పంచదార, పంచామృతం,జీడిపప్పు ,బాదం, పిస్తా, పాలు, పెరుగు ,విభూది,కుంకుమ,పసుపు చందనం లతోపాటు 24 రకాల అభిషేకాలను వేద పండితులు తాంత్రికవేత్త, శబరిమలై దేవాలయ మేల్ శాంతి శ్రీమాన్ బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి, హైదరాబాద్ శ్రీ మహాశాస్తా సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ రాజు గౌడ్,రామకృష్ణ శర్మ,నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మంగళవారం మాధన్నపేట సరస్సులో నిర్వహించిన పంభాఆరాట్ మహోత్సవాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు దాతలుగా అంగరంగ వైభవంగా జరిపించారు.శ్రీధర్మ శాస్తా అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగరకొండ మాధవ శంకర్ గుప్తా అధ్వర్యంలో ట్రస్ట్ ఈ అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తాల అధ్యక్షతన కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర మాజీ సివిల్ సప్లై చైర్మన్,బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు, నరంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి,కుమారుడు నిధర్శన్ రెడ్డి,కూతురు,ఆ పార్టీ నాయకులతో కలిసి దేవాలయంలో అర్చకులు దేవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వదించారు.అనంతరం గర్భగుడిలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహాన్ని పంబ ఆరాట్ దాత బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు పల్లకిలో మోస్తూ అలంకరించిన స్వామివారి ప్రత్యేక రథంలో ప్రతిష్టించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అయ్యప్పస్వామి రథాన్ని ఊరేగింపుగా నడుపుతూ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులు,భక్తుల నుత్యాలు,మహిళల కోలాటాలు, డీజే చప్పుళ్ళు ఎంతగానో ఆనందింపజేశాయి.కేరళ సాంప్రదాయ డప్పు వాయిద్యాలు,మహిషి రాక్షసితో పాటు వివిధ వేషధారణతో చేసిన నృత్యాలు,సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి.మాదన్నపేట చెరువులో నిర్వహించిన పంబాఆరాట్ ఉత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగింది.కాగా దేవాలయం నుండి పట్టణ పురవీదుల నుండి మాదన్నపేట చెరువు వరకు సాగిన ఊరేగింపులో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలతో స్వామివారికి స్వాగతం పలికారు. ఊరేగింపు జరుగుతున్న తరుణంలో గరుడపక్షి అయ్యప్ప స్వామి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు అయ్యప్ప నామస్మరణతో తిలకించారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 10 వేల మంది భక్తులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షా సన్మార్గంలో నడిపిస్తోందని, దీక్ష నియమ నియమాలు ఉన్నతమైనవని అన్నారు.నియోజకవర్గ ప్రజలు అభివృద్దే ముఖ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవ వాస్థ అభవృద్ధి చెందేలా ప్రాజెక్టుల నిర్మాణం కేసీఆర్ ప్రభుత్వంలో పూర్తయ్యాయని పాకాల, రంగాయాచెరువు ప్రాజెక్టులతో నర్సంపేట ప్రాంతం అభవృద్ధి చెందుతున్నదని ఆయన పేర్కొన్నారు.తన అయంలో ఈ ప్రాజెక్టు ద్వారా తీసుకచ్చిన గోదావరి జలాలతో అయ్యప్ప స్వామి జల క్రీడలు పంబ ఆరాట్ జరగడం ఆనందదాయకమని తెలిపారు. ఈ నేపథ్యంలో మాదన్నపేట చెరువు ఆధ్యాత్మిక ప్రాంతంగా మారిందని చెరువుకట్టపైన శ్రీ రామలిగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరుగుతున్నాయని పెద్ది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు అష్టైశ్వర్యారాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామికి పాంబారట్టు వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఎలాంటి ఆటంకాలు లేకుండా 23 వ సారి పంబారాట్టు దాత,మహా అన్నదాన దాతగా అవకాశం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.గతంలోనేనుమొదటిసారిపంబఆటాట్మహోత్సవంలో పాల్గొన్న క్రమంలో అయ్యప్పస్వామికి గోదావరి జలాలతో. అభిషేకాలు నిర్వహిస్తాననిమాట ఇచ్చిన ప్రకారంగానే గత నాలుగు సంవత్సరాలుగా గోదారి జలాలతో అయ్యప్ప స్వామికి జల క్రీడల కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని బిఆర్ఎస్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివరించారు. 25వ పంబఆరాట్ సిల్వర్ జూబ్లీ మహొత్సవాన్ని నా చేతులమీదుగా జరుగడం అదృష్టమని పేర్కొంటూ నా జీవితం ఉన్నంతవరకు అయ్యప్పస్వామి పంబ అరాట్టు మహొత్సవాన్ని నిర్వహిస్తానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు.నర్సంపేట అయ్యప్ప దేవాలయ పంభారాట్ మహొత్సవం తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా మారిందని ఈ సందర్భంగా తెలియజేశారు. శబరిమలై అయ్యప్ప దేవాలయం మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి నిర్వహించిన తాంత్రిక పూజలు దేవాలయ సిల్వర్ జూబ్లీ మహొత్సవ పంబాఆరాట్ట్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహొత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి రవీందర్ రెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నాయకులు నాగిశెట్టి పద్మ ప్రసాద్,దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి,మండల శ్రీనివాస్,సుంకరి సంతోష్ రెడ్డి,సీఐలు సాయి రమణ,శ్రీనివాస్ ఎస్సైలు అరుణ్ రాజు,రవి కుమార్,రఘుపతి,రణధీర్, ఆలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,పబ్బా రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతలనిరంజన్,బాబురావు,భూపతిలక్ష్మీనారాయణలు, ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు,మల్యాల రాజు,ప్రవీణ్,సింగిరికొండ వేణుగోపాల్,రావుల సతీష్,పిన్నం రామనాథం,ఇరుకుల వీరలింగం,శ్రీరాముల కార్తీక్,భీరం నాగిరెడ్డి,గురుస్వాములు సంజీవరావు,బొట్లనాగరాజు,యాదగిరి,అనిల్మహేంద్ర,రాయసాబ్,అంకూస్ గౌడ్,పుల్లూరి కపిల్ స్వామి గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,పోలీస్ శాఖ అధికారులలతో పాటు ప్రజా ప్రతినిధులు,భక్తులు తదతరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కౌన్సిల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా

**దాంశెట్టి సోమేశ్వర్**



**ప్రజా జ్యోతి జఫర్ గడ్09.12.2025:** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ (ఎన్ జీ ఓ సంస్థ) జనగామ జిల్లా నిర్వహణ కార్యదర్శిగా జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన దాంశెట్టి సోమేశ్వర్ నియమించడం జరిగిందని కౌన్సిల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ,కౌన్సిల్ సెక్యూరిటి వింగ్ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ తనను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించడంపై సంతోషాన్ని వ్యక్తపరుస్తూ , పేదల హక్కుల కోసం,వరకట్నం వంటి సాంఘీక దురాచారాలపై, బాలకార్మికుల హక్కులు తదితర అంశాలపై ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళుతానని వివరించారు.పలువురి హర్షం :-జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న దాంశెట్టి సోమన్న జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జనగాం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకంపైమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగందర్ ,కోశాధికారి ఇమ్మడి అశోక్ , జోనల్ చైర్మన్ గందెసోమన్న,జిల్లా సేవాదళ్ కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్ ,జిల్లా నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేసారు.

## అనారోగ్యంతో దుక్కి ఎద్దు మృతి

**సుమారు అరవై వేల విలువగల ఉంటుందన్న గ్రామస్తులు**

**జీవనోపాధి కోల్పోయామంటూ విలపిస్తున్న బాధితుడు**

**పలిమెల డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో కల్గూరి లచ్చిమల్లు కు చెందిన దుక్కి ఎద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం రోజున చోటు చేసుకుంది. మండలంలోని పంకెన గ్రామానికి చెందిన కల్గూరి లచ్చిమల్లు కు చెందిన సుమారు 60 వేల విలువగల దుక్కి ఎద్దు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. దీనిపై బాధిత కుటుంబాన్ని వివరణ అడుగగా వారం రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా వైద్యం కోసం సుమారు పది వేలు ఖర్చు పెట్టామని అయినా బ్రతకలేదని కన్నీరు మున్నిరవుతు చెబుతూ జీవనోపాధి కోల్పోయామని తెలుపూ ఎడ్ల బండి సాయంతో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడినని దుక్కి ఎద్దు చనిపోవడం తో జీవనాధారం కోల్పోయామని తెలిపారు. అధికారులు మరియు నాయకులు చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకొని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.



## స్వామివారిని దర్శించుకున్న ఎలక్షన్స్వామి వారిని దర్శించుకున్న ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్

**కాళేశ్వరం డిసెంబర్ 9( ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం కాళేశ్వరం గ్రామం లోని పవిత్ర పుణ్యక్షేత్రం మైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దేవస్థానంలో మంగళవారం జిల్లా ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఫణిందర్ రెడ్డి ఐ ఏ ఎస్, ఎండి టి జీ ఎం ఎస్ ఐ డి సి స్వామివారిని ధర్శించుకున్నారు. ముందుగా రాజగోపురం దగ్గర్కు రాగానే ఆలయ అర్చకులు ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు అక్కడినుండి స్వామివారినికి ప్రత్యేక పూజలు పాలాభిషేకాలు శుభనంద దేవి వపార్వతి అమ్మవార్లకు బకుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యమంలో కాళేశ్వరం ఎ ఎస్సై తమాషారెడ్డి, గ్రామపంచాయితీ అధికారులు ఆలయ సిబంది ఉన్నారు.



## చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కావటి రజిత

# రవి కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 9:** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావటి రజిత – రవి కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించండని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావటి రజిత – రవి గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల నిర్వహించారు. ముందుగా చెల్పూర్ బస్టాండ్ సెంటర్ నుండి కాపువాడ (మొరంగడ్డ) మీదుగా రామాలయం సెంటర్ వరకు భారీ ర్యాలీ తీశారు. అభ్యర్థితో కలిసి ఎమ్మెల్యే ప్రచార రథంపై నుండి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బస్టాండ్ సెంటర్, కాపువాడ రామాలయం సెంటర్ లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ చెల్పూర్ గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోనే సాధ్యమన్నారు. చెల్పూర్ గ్రామాన్ని జెన్కో సింగరేణి నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ.5 కోట్లతో జెన్కో నిధులతో చెల్పూర్ లో మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులకు కొద్దిరోజుల కిందటే శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. కర్నాలకుంట శివారు భూములను రైతులకు త్వరలోనే పట్టాలను అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.2 కోట్లతో చెల్పూర్ నుండి బొబ్బలోని పల్లి వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.50 లక్షలతో కుందూరుపల్లి నుండి ఎర్ర చెరకు వరకు రోడ్డు నిర్మాణ పనులు, రూ.41 లక్షలతో చెల్పూర్ నుండి కుందూరుపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ పనులు, ఎస్సీ కాలనీలో అంగన్వాడీ భవనం, మహిళా సమాఖ్య భవనము, 1000 క్వార్టర్స్ లో పిరమిడ్ ధ్యాన కేంద్రం, కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, శివాలయం, రామాలయం లకు ప్రహరీ గోడ, నల్లకాలువ పూడిక తీత పనులు మరియు 92 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎన్నికల్లో కావటి రజిత – రవి కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, రాబోయే రోజుల్లో చెల్పూర్ ను నియోజకవర్గంలోనే మోడల్ విలేజ్ గా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# అలర్ట్ గా ఉండాలి విస్తృత తనిఖీ లు చేపట్టండి

**-ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకూడదు .-ఎన్నికల అబ్సర్వర్ రవి కిరణ్**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 ( ప్రజాజ్యోతి) :** ఎన్నికలను పారదర్శకంగా నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, బృందాల పాత్ర కీలకంగా ఉంటుందని జనరల్ అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలు పైన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, బృందాలు, తహసీల్దార్ లతో మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల అబ్సర్వర్, జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అబ్సర్వర్ మాట్లాడుతూ పోలింగ్ సమయంలో నగదు, మద్యం తదితర వాటిని చూపెట్టి ఓటర్లను ప్రలోబాలకు గురి చేయకుండా పోలింగ్ అయిపోయే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి సజావుగా అమలు కావాలంటే ఎఫ్. ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలు క్షేత్ర స్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకుండా చూడాలని, లా అండ్ ఆర్డర్ సమస్యలు ఎక్కడ రావద్దని మంగళవారం, బుధవారం, ఎక్కువ నిఘా పెట్టాలన్నారు. ఎఫ్.ఎస్. టి, ఎస్.ఎస్.టి, బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రచార సమయం అయిపోగానే ఎక్కడ మీటింగ్ లు జరగకుండా చూడాలన్నారు. ఎం.సి.సి ఆంక్షల మీద గ్రామ పంచాయతీ లలో టామ్ టామ్ వేపించాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక అయిపోయంత వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణ సంబంధిత ఫిర్యాదులు, బెదిరింపులు, మద్యం పంపిణీ సంఘ విద్రోహ చర్యలు, పరిమితిని మించి ధనాన్ని వ్యయం చేయడం తదితర అంశాలను ఈ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిషితంగా పరిశీలించాలన్నారు.

ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తున్నట్లు సమాచారం అందగానే వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రివ్యూ లో ఏసీపీ పండరి చేతన్, ఎం.సి.సి నోడల్ ఆఫీసర్ విక్రమ్, తహసీల్దార్ లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం రఘునాథ్ పల్లి మండలం లోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, డీసీపీ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ లలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలను తెలియజేసారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**రాయపర్తి డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామంలోమంగళవారం పింక్ షాక్ తగిలింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన నేతవత్ సోమన్న బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు నేతావత్ మాల్సుర్ నేతావత్ రమేష్ నేతావత్ శ్రీధర నేతావత్ ప్రవీణ్ నేతావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 ( ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా చిల్పూర్ మండలంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ, ధృవీకరణ, సీలింగ్ విధానం, బ్యాలెట్ బాక్స్ భద్రత, రికార్డ్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ వంటి అంశాలను తనిఖీ చేసి, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా పారదర్శకంగా, నియమావళి ప్రకారం, ఎలాంటి అంతరాయం లేకుండా జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జెడ్.పి.హెచ్.ఎస్ చిల్పూర్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కౌంటర్లు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, త్రాగునీరు,శౌచాలయాల వంటి మౌలిక సదుపాయాలపై విపులంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి కేంద్రం పూర్తిస్థాయి సిద్ధతతో ఉండాలని, పోలింగ్ బృందాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.వో, ఎంపీడీఓ చిల్పూర్, తహసీల్దార్, ఎంపీవో, పంచాయతీ రాజ్, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పోలింగ్ రోజు స్థానిక సెలవు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో మూడు విడత లుగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయా మండలాల్లో పోలింగ్ రోజు స్థానిక సెలవులు ఇవ్వనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా చోట్లలో స్థానికంగా సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.

# నారాయణపూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా
# బి ఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇంగే మహేందర్ ప్రచారం



**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్9:** నారాయణపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇంగే మహేందర్ గ్రామపంచాయతీ దగ్గర నుండి ఎస్సీ వాడా మరియు ముదిరాజ్ వాడ, గొల్ల, ఆరే వాడవరకు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తున్నారు. వారి సమస్యలను అవసరాలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమవుతూ అనుబంధాన్ని మరింత బలపరుస్తున్నారు. నారాయణపూర్ అభివృద్ధి తన లక్ష్యమని వెల్లడిస్తూ . బాగుపడిన రహదారులు శుద్ధమైన తాగు నీటి సౌకర్యం, ప్రతి కుటుంబానికి చేరేలా సంక్షేమ పథకాల సమగ్ర అమలు తన ప్రాధాన్యాలుగా ఉంటాయని విశ్వాసం ఇస్తున్నారు. గత ఏడు సంవత్సరాల లో వచ్చిన అభివృద్ధి కేవలం పునాదులకే పరిమితమైంది కావున ఇకనైనా అభివృద్ధికి మార్గం వేసే నాయకుడైన నన్ను సర్పంచిగా ఎన్నుకోవాలని నా గుర్తు అయినటువంటి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాను.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే
### కె ఆర్ ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థలు ఎన్నికలలో చివరి రోజు హోరా హోరీగా వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద, దమ్మన్నపేట, బండౌతపురం, కొత్తపల్లి, దివిటీపల్లి, రామారం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు. ఇల్లంద గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ ని గెలిపిస్తే అతి త్వరలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ పూర్తి చేసి పంట పొలాలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే 3నెలల్లో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని తెలిపారు. రెండో విడతాలో దాదాపు 80 ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని తెలిపారు. యాదవ, గౌడ సంఘాల భవన నిర్మాణం మరియు స్మశాన వాటిక మౌలిక వసతులు గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. **దమ్మన్నపేట గ్రామ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేస్తా...** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దుబ్బ అంబయ్య ని గెలిపిస్తే దమ్మన్నపేట గ్రామ అభివృద్ధికి నిధులు సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ గా అంజయ్యా గెలిచిన వెంటనే అభివృధి పనులుకు ప్రత్యేక నిధులు ఇస్తానని తెలిపారు. అలాగే రెండో విడతలో 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. రాజకీయ విభేదాలు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలనేదే నా ఆలోచన అని తెలిపారు. ఇప్పటికే దమ్మపేట గ్రామంలో దాదాపు రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసుకున్నామని, 25 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. దమ్మన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.. **బండౌతపురం గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది...** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తినీ దశరథం ను గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధికి గ్రామం ముందడుకు వేస్తుంది. అలాగే గ్రామంలోని శివాలయం మరియు ప్రభుత్వ పాఠశాల అభివృధికి అదనపు తరగతి గదులు, గ్రామం నుంచి నలుమూలలకు వెళ్లే అందుకు రోడ్డు, యాదవ, ఎస్సీ, కమ్యూనిటీ హాల్, గ్రామంలో పలు బోర్లు అన్ని వేయించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మీరు అదనంగా 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తా, రేషన్ కార్డులు, 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. ఇక్కడ ఈ గ్రామంలో పోటీ ఎవరికి బీసీ బిడ్డ మరియు దొరలకు పోటీ గ్రామ ప్రజలు గమనించి అందరూ బీసీ బిడ్డ దశరథం ఓటు వేసి గెలిపించాలని కోరారు. కౌడగొని సునీత –



రాజేష్ కన్నా ని భారీ మెజారిటీతో గెలిపితే ఈ ఊరును బాగుపడుతుంది మీ మంచిలో చెడులో గ్రామ ప్రజలకు అండగా ఆసరాగా ఉంటారు. గ్రామంలో కౌడగొని కుటుంబం నుంచి 7 ఎకరాలను బీసీ, ఎస్సీ లకు ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత మీ అభ్యర్థి సునీత చదువుకున్న వ్యక్తి మంచి ఆలోచనతో గ్రామఅభివృద్ధికి తోడ్పాటు చేస్తుంది. మీ గ్రామంలో మలి దశలో 50 ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు కృషి చేస్తా. నా అసెంబ్లీ ఎన్నికల్లో మీరు భారీ మెజారిటీతో గెలిపించినందుకు నా యొక్క ధన్యవాదములు అని తెలిపారు. 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సునీత గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. **దివిటీపల్లె గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా....** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కార్క నరసింహారెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపితే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి ఇటీవలే మీకు గత 10సం. 1కోటి 50 లక్షల రూపాయలతో బిటి రోడ్డు కల సాకారం చేసిన మళ్లీ గ్రామానికి 50 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్న మలిదశ లో 30 ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు కృషి చేస్తా. నా అసెంబ్లీ ఎన్నికల్లో మీరు భారీ మెజారిటీతో గెలిపించినందుకు నా యొక్క ధన్యవాదములు అని తెలిపారు. 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరసింహారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. **రామారం గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తా...** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బెల్లపు ఎల్లమ్మ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజలకు అదనంగా 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తా, రేషన్ కార్డులు, 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎల్లమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి అదృశ్యం విషాదం
### ట్రాక్టర్ కిందపడి మృతి
### భయంతో మృతదేహాన్ని ఓసీ త్రీ మట్టి గుట్టలో దాచిన డ్రైవర్ అరెస్ట్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 9:** గణపురం మండలం ధర్మారావుపేటలో అదృశ్యమైన ఐదేళ్ల బాలుడి అదృశ్య ఘటన విషాదాన్ని మిగిల్చింది ఆదివారం సాయంత్రం అదృశ్యమైన బందెల రాకేశ్ (5) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడని పోలీసులు మంగళవారం వెల్లడించారు. భయంతో మృతదేహాన్ని మట్టి డంపింగ్ ప్రదేశంలో దాచిన ట్రాక్టర్ డ్రైవర్ గంపల శంకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం.. ధర్మారావుపేటకు చెందిన బందెల రాజు,రజిత ల చిన్న కుమారుడు రాకేశ్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా,వరి కోత పనులకు బయలుదేరిన గంపల శంకర్ అతన్ని మరో బాలుడితో పాటు ట్రాక్టర్‌పై ఎక్కించుకున్నాడు. ట్రాక్టర్ కదులుతుండగా రాకేశ్ ప్రమాదవశాత్తు టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిందన్న భయంతో శంకర్, బాలుడి మృతదేహాన్ని గన్నీ సంచీలో చుట్టి సమీపంలోని ఓసీ3 గని మట్టి డంపింగ్ యార్డ్‌లో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాగా, రాకేశ్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, గ్రామస్థులు శంకర్‌ను ప్రశ్నించగా అతని మాటల్లో పొంతనలేని సమాధానం రావడంతో వెంటనే రాకేశ్ తల్లిదండ్రులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ అశోక్, డ్రైవర్ శంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అతడు జరిగిన ప్రమాదాన్ని ఒప్పుకున్నాడు. శంకర్ చూపించిన ప్రదేశానికి సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, జేసీబీలతో మట్టిని తవ్వించి బాలుడి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పంచనామా చేసి పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాలుడి మృతి ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అమృతతండా సర్పంచిగా
# బోడ వీరా సింగ్ ఏకగ్రీవ ఎన్నిక
### బీఆర్ఎస్ అభ్యర్థి బోడ సంపత్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






**చెన్నారావుపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని అమృతతండా గ్రామంలో సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బోడ వీరాసింగ్ ఎన్నికయ్యారు. గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు అభ్యర్థులు వివిధ పార్టీల తరఫున దరిచేరగా, గ్రామస్తులు, గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకూ ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అందువలన పంచాయతీ మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడింది. ఇరు పార్టీల ఒప్పందం ప్రకారం, సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ నుండి బోడ వీరాసింగ్, ఉప సర్పంచ్ స్థానానికి బీఆర్ఎస్ నుండి బోడ సంపత్ ఎన్నికయ్యారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... మొదట ఏకగ్రీవమైన ఇద్దరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇద్దరు సమన్వయంతో కలిసి పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడపాలని, రాబోవు తరాలకు ఇద్దరి పనితనం ఆదర్శంగా నిలవాలని కోరడం జరిగింది.

# గణపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కట్కూరి రాధిక - శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

**గణపురంను అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తా-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 9:** గణపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కట్కూరి రాధిక - శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కట్కూరి రాధిక - శ్రీనివాస్ గెలుపు కోసం కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సాయిబాబా ఆలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీగా ర్యాలీగా చేరుకున్నారు. అభ్యర్థి తో కలిసి ప్రచార రథంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రూ. 18 కోట్లతో మండల కేంద్రంలో నాలుగు వరుసల బీటీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 4.20 కోట్లతో %=ఐదీ% రోడ్డు నుండి చెంచుకాలనీ వరకు బీటీ రోడ్డు, రూ.4 కోట్లతో %=ఐదీ% రోడ్డు బీసీ కాలనీ నుండి చెంచు కాలనీ వరకు రోడ్డు, రూ.3 కోట్లతో గణపసముద్రం చెరువు మరమ్మతులు, రూ.3 కోట్లతో గణపసముద్రం చెరువు వద్ద బోటింగ్, రెస్టారెంట్, చిల్డ్రెన్ పార్క్ కోట గుళ్ళు వద్ద పర్యాటక అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, రూ.2.5 కోట్లతో కోటగుళ్ళ నుండి స్మశాన వాటిక వరకు రోడ్డు పనులు, రూ. 2.5 కోట్లతో గణపురం నుండి చెల్పూర్ వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులు, రూ.1.42 కోట్లతో గణపురం నుండి చెల్పూర్ వయా ధర్మారావుపేట వరకు బీటీ రోడ్డు పనులు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కట్కూరి రాధిక - శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి.. అభివృద్ధి చేస్తానన్నారు.

# పన్ను బకాయి వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాల్సిందే

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పన్ను వసూళ్ల పై సమీక్ష**




**వరంగల్ సిటీ, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** పన్ను బకాయి వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాల్సిందేనని నగర మేయర్ గుండు సుధారాణి రెవిన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో పన్ను వసూళ్లపై రెవేన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ ల వారిగా ఇప్పటి వరకు వసూలు చేసిన పన్ను వసూళ్ల పురోగతిని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ డిసెంబర్ 31 లోగా సూచించిన పన్ను వసూళ్లను చేరుకోవాలని ఆర్ఐ లు, ఆర్ఓలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పన్ను వసూళ్లను పరిశీలించాలని పన్ను వసూళ్లకు సమాంతరంగా నీటి పన్ను వసూళ్లు చేయాలని అన్నారు. బడా బకాయి దారుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చాలా వరకు నగర వాసులు నల్లా పన్నులు చెల్లించడం లేదని, ఆస్తి పన్నులతో పాటుగా నల్లా పన్నులు చెల్లించి కార్పొరేషన్ కు సహకరించాలని ఈ సందర్భంగా మేయర్ నగర ప్రజలను కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, ప్రసన్న రాణి, ఆర్ ఓ లు శ్రీనివాస్, షహజాది బేగం, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# చిల్పూర్ కెజిబివిలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ. జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 ( ప్రజాజ్యోతి) :** చిల్పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. విద్యాలయంలో భవన నిర్మాణం, తరగతి గదులు, వసతి గదులు, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్స్, తాగునీటి సౌకర్యం, భద్రతా ప్రహరీ, విద్యార్థుల వసతి గదుల్లో అవసరమైన మరమ్మత్తులు, పునరుద్ధరణ వంటి అంశాలను ఆయన విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేజీబివి పాఠశాలలలో కనీస వసతులను మెరుగుపరచడం, విద్యార్థుల శ్రేయస్సుకు అత్యంత కీలకమని, ప్రతి మరమ్మత్తు పని నాణ్యతతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలని, విద్యార్థులు సురక్షితమైన, శుభ్రమైన, అనుకూలమైన వాతావరణంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాధాన్య మరమ్మత్తు పనులు, అంచనా వ్యయాలు వెంటనే చేపట్టాల్సిన పనులపై మార్గదర్శకాలను అందించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ శాఖ డిఈ, ఏఈ, జీసీడిఓ, ఎస్.వో, అలాగే లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ విస్తృత ప్రచారం



**నడికూడ ,డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి):** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వంగ మల్లికార్జున్‌కు మద్దతుగా మంగళవారం రోజు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు సభ్యులైన మోత్కూరి లక్ష్మీ%-%రమేష్, వంగ శరణ్య%-%మల్లికార్జున్, కోట తిరుపతి, ఎరుకల రాజారెడ్డి, మందోటి విజయేందర్, చేకిలె జామున రవీందర్‌లకు కూడా మద్దతు వ్యక్తం చేస్తూ బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని, అందుకే బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్లికార్జున్ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి విద్యా సదస్సుకు ఎంపికైన పోగు అశోక్



**వరంగల్ సిటీ, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరం కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పోగు అశోక్ 14వ జాతీయస్థాయి సదస్సుకు ఎంపిక అయ్యాడు. ఎన్సీఈఆర్టీ (నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విద్యా సదస్సులను నిర్వహిస్తుంది. దానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యావేత్తల నుండి పరిశోధన పత్రాలు సమర్పించమని కోరగా ఉపాధ్యాయుడు పోగు అశోక్ సమర్పించిన పరిశోధనా పత్రం జాతీయస్థాయి సదస్సుకు ఎంపిక అయిందని ఎన్సీఈఆర్టీ వారు ఈమెయిల్ లో సమాచారం ఇచ్చారని పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపాడు."ఎన్ హ్యాన్సింగ్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ స్కిల్స్ ఇన్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్" అనే అంశంపై పోగు అశోక్ తన పరిశోధనా పత్రంను సమర్పించాడు ఈనెల 22 నుండి 24 వరకు రాజస్థాన్లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ - అజ్మీర్ నందు పాల్గొననున్నాడు. గతంలో ఎన్సీఈఆర్టీ నిర్వహించిన సదస్సులలో వరసగా ఏడుసార్లు పాల్గొనడమే కాకుండా గత ఏడాది జాతీయ స్థాయి సదస్సుకు కూడా ఎంపికై ఆన్లైన్లో తన పరిశోధన పత్రాన్ని సమర్పించాడు. ఈ సందర్భంగా జాతీయస్థాయి సదస్సుకి ఎంపికైన ఉపాధ్యాయుడు అశోకుని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్, ప్రొఫెసర్లు సురేష్ బాబు, వరంగల్ జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, అక్కడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# రింగు గుర్తుకు ఓటు వేసి మనోహర్ ను గెలిపించాలి

**బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి**

**పరకాల,డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి):** వెల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏకు మనోహర్‌కు మద్దతు పెంచేందుకు మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రింగు గుర్తుకు ఓటు వేసి మనోహర్‌ను ఘన విజయం సాధింపజేయాలని కోరారు.పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో పరకాల నియోజకవర్గం ఎదిగిన అభివృద్ధి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన సేవలను ప్రజలు స్మరించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థికి విజయం చేకూర్చాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏవివి కళాశాలలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం



**వరంగల్ సిటీ, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన యువత పాత్రపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ భూజేందర్ రెడ్డి పాల్గొని వాలంటీర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ అవినీతి అనేది చెట్టుకు పట్టిన చీడ లాంటిది. చీడ చెట్టును నాశనం చేస్తే అవినీతి సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. అవినీతితో అభివృద్ధి చెందదని ఒకప్పుడు ఉద్యోగులలో అవినీతి ఉండేదని కానీ ఇప్పుడు రాజకీయ మరియు న్యాయవ్యవస్థ కూడా అవినీతి అనే ఊబిలో కూరుకుపోయిందని ఇది చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. దీనిపైన యువత అవగాహన కలిగి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా కూడా ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోతున్నది దీనికి కారణం అవినీతి, లంచం ఇవ్వడము మరియు లంచం తీసుకోవడం. రెండు కూడా భారతీయ శిక్షాస్మృతి ప్రకారం లంచం ఇవ్వడం కూడా అవినీతికి పాల్పడ్డట్టే అనేది దృష్టిలో ఉంచుకొని అవినీతిపరుల ఆట కట్టించి వారిని అవినీతి నిరోధక శాఖకు అప్పజెప్పినప్పుడే సమాజంలో భయము అన్నది ఏర్పడి అవినీతిరహిత సమాజం ఏర్పడుతుందని తద్వారా మంచి సమాజం మరియు అభివృద్ధి చెందిన దేశంగా ఏర్పడుతుందని అన్నారు. అనంతరం వాలంటీర్లతో అవినీతి వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలెంటైర్లు దేవిశ్రీప్రసాద్, సిద్ధిక్, గణేష్ ,దస్తగిరి, సాయి హర్షిత్, నవ్య శ్రీ, మాధురి, మహేన్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణంలో కోల్పోయిన ముఖ్య పత్రాలు.. దొరికినవారు సమాచారం అందించాలి

**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 9**
భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన డీ. వంశీ కృష్ణ (తండ్రి పేరు తిరుపతి చారి) తన ఇంటికి సంబంధించిన అత్యంత కీలకమైన ఒరిజినల్ డాక్యుమెంట్స్ (డాక్యుమెంట్ నం. 2166/2015)లి ను కోల్పోయినట్టు తెలిపారు. వంశీ కృష్ణ వివరాల ప్రకారం, 08-11-2025 న పోచంపల్లి నుండి రేగొండ వైపు బైక్‌పై ప్రయాణిస్తుండగా, తన వద్ద ఉన్న భూపాలపల్లి ఇంటి అసలు పత్రాలు మధ్యలో ఎక్కడో మిస్ అయ్యాయి. పత్రాలు ఎక్కడ పడిపోయాయో స్పష్టంగా తెలియకపోవడంతో వాటి గూర్చి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో, ఎవరికైనా ఈ పత్రాలు దొరికిన పక్షంలో వెంటనే సమాచారం అందించి తిరిగి అప్పగించవలసిందిగా ఆయన వినతి తెలిపారు.పత్రాలు తిరిగి ఇచ్చిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని వంశీ కృష్ణ పేర్కొన్నారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 96524 88648 ప్రజలు సహకరించవలసిందిగా కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సీట్ పై అభ్యర్థుల పోరు

**లక్షణంగా ప్రచారం చేస్తూ ఓటర్లకు గాలం వేస్తున్న అభ్యర్థులు**

**ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నమైన సర్పంచ్ అభ్యర్థులు**

**హామీలు గుప్పించడంతో పాటు ఓటర్ దేవుళ్ళు కోరినవన్నీ క్షణాలో ముందు**




**చెన్నారావుపేట డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం నెలకొంది. స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నారు. ఎన్నికల బరిలో ఎన్నో ప్రత్యేకతలు విశేషాలు కనిపిస్తున్నాయి కొన్నిచోట్ల ఒకే ఇంట్లో వారు ప్రధాన పార్టీల తరపున పోటీకి దిగుతున్నారు. అన్నదమ్ముల మధ్యలో పోరు నెలకొంటుంది. పరిస్థితులు ఎలా ఉన్న ప్రచారం విషయంలో తగ్గేదే లే అంటూ అభ్యర్థులు ముందుకు పోతున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు భారీ మొత్తంలో ఖర్చు చేసేందుకు సైతం వెనకాడని పరిస్థితి నెలకొంటున్నాయి. ఎలక్షన్లో గెలవగానే ఎవరి సమస్యలైనా ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న బడా సమస్యలను పరిష్కరిస్తామంటూ సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలో మాట్లాడుతున్నారు. మండల కేంద్రంలోని చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సీటుపై పోటీ అభ్యర్థులు నజర్ పెట్టారు. ప్రధాన పార్టీల నాయకులు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటా పోటీగా ప్రచారాలు చేస్తూ ఓటరు దేవుళ్ళను ప్రసన్నం చేసుకుంటున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు పై ఎవరి ధీమా వారికి ఉండగా మేము గెలుస్తామంటే మేము గెలుస్తాం అంటూ ఓర ఒరిగా ప్రచారాల్లో పాల్గొంటూ తమదైన శైలిలో ఓటర్ దేవుళ్లను ఇప్పటినుండే ఆకర్షిస్తున్నారు. ఏది ఏమైనా మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల వేడి పెరిగిపోతుంది.

**క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన**

# వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):**
తీవ్ర ఛాతినొప్పి మరియు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో 10 రోజులుగా బాధపడుతున్న 51సం.ల అక్కరపు రేణుక అనే మహిళను కుటుంబ సభ్యులు అత్యవసరంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. ఆసుపత్రిలో చేసిన ప్రారంభ పరీక్షల్లోనే హృదయం మరియు మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సంక్లిష్టతలు బయటపడ్డాయి. రోగిని పరిశీలించిన డా. శ్రవణ్ కుమార్ రాంపెల్లి, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, రోగికి అన్‌స్టేబుల్ యాంజైనా, అలాగే ఎడమ రెనల్ ఆర్టరీలో ప్రమాదకరమైన నిలిచిపోయే స్థాయి బ్లాకేజ్ ఉన్నట్లు నిర్ధారించారు. దీనితో పాటు ఉన్న కిడ్నీ సమస్యలు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. ఈ సందర్భంలో కార్డియాలజీ, నెఫ్రాలజీ విభాగాల మధ్య సమన్వయం అవసరం అని గుర్తించారు. డా. జె. శ్రావణ్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, చికిత్సలో భాగస్వామ్యమై రోగి స్థితిని స్థిరం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ బృందం చేపట్టిన అత్యాధునిక ప్రక్రియలో, రెనల్ ఆర్టరీలోని అడ్డంకిని తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించడం విజయవంతంగా చేశారు. ఈ విధానంతో రోగి పరిస్థితి వేగంగా మెరుగుపడింది. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరపడడంతో ఆమెను డిశ్చార్జ్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు మెడికవర్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)**



గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాలంలో ఇతర ప్రదేశాల నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు పాటించాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

# గ్రామస్థాయి పంచాయతీ ఎన్నికలు అత్యంత కీలకం

**- గ్రామపంచాయతీ ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వర్తించాలి**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని,ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పనిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి పరిశీలించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ని కల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బాక్సులు,పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా స్వామ్య వ్యవస్థలో గ్రామ స్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగిఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా పద్ధతుల్లో ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ, స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు.రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా, పటిష్ఠ నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని,ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద క్యూ లైన్ వ్యవస్థను అమలు చేయాలని,సీసీ కెమెరాల ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలుచేయాలని ఆదేశం చారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అధికారి బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహించాలని అన్నారు.సమన్వయం,శీఘ్ర స్పందన,పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు.అదేవిధంగా తాగు నీరు,విశ్రాంతి గదులు,పారి శుద్ధ్య వసతులు వైద్య సౌకర్యాలు,ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు,ఎంపిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బల పరచిన సర్పంచ్ అభ్యర్థిని

# చేకొండ శ్రీదేవిని గెలిపించండి

**ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ**



**ప్రజా జ్యోతి జఫర్ గడ్**

జఫర్ గడ్ మండలం కూనూర్ గ్రామములో మంగళవారం రోజున గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి బిజెపి పార్టీ బల పరిచిన చేకొండ శ్రీదేవిని గెలిపించడం లో భాగాంగ ప్రచారానికి విచ్చేసిన రావు పద్మ మాట్లాడుతూ మనకు కేంద్రం లో మన నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం లో ప్రతి పల్లెల్లో కేంద్రం నిధులు ఇస్తున్నాయి అని కూనూర్ గ్రామ ప్రజల అందరూ ఫుట్ బాల్ గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలి అని కోరారు శ్రీదేవి కనక గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నిధులు తీసుకోని వచ్చి మీ గ్రామ అభివృద్ధిని చేస్తాం అని అన్నారు.కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు దోచుకున్నది చాలక మాయ మాటలతో వచ్చి అమలు కానీ హామీలను చెప్పడం సిగ్గు చేటు అని దుయ్య బట్టారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

**కూడా చైర్మన్ ఇనగాల**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి):** హనుమకొండ డీసీసీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు,పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ,వరంగల్ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పార్టీ గౌరవ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, హనుమకొండ,వరంగల్ జిల్లా ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే ఒకే ఒక్క కుటుంబం మొత్తం కూడా దేశం కోసం హత్యలకు గురైనారని,వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. అలాంటి కుటుంబంలో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు, అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా వుంటదని అవహేళన చేసిన మూరు?లు బీజేపీ నాయకులు.ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. దేశంలో రూపాయి పతనం,ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి ప్రజల తప్పుదోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గాంధీజీ ని చెప్పిన గాడ్సే గొప్పోడనడం సిగ్గుచేటు అని ,మీరూ మీ పార్టీ దేశానికి చేసింది ఏంటని అన్నారు.రూపాయి పాతనానికి కారణం బీజేపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలే అని అన్నారు. ఈ వేడుకలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్, ఈవీ శ్రీనివాస్ రావు, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం 51 వ డివిజ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలో పాల్గొని స్థానికంగా వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. స్థానికంగా అరటిపండ్లు పంపిణీ చేశారు.

# గీసుగొండ పీ.హెచ్.సీలో

# ఎన్.ఎస్.వి క్యాంపు

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో గీసుగొండ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎన్ ఎస్ వి క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ప్రారంభించారు. పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు 22 మంది పేరు నమోదు చేసుకోగా డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా డా. సాంబశివరావు మాట్లాడుతూ పురుషులకు చేసే వేసెక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఇది ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్ అని అన్నారు. ఆపరేషన్ వల్ల పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్ళు సాధారణమైన జీవితము గడపవచ్చు అని పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని తెలిపారు. గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని, కనుక పురుషులు ముందుకు వచ్చి వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సహజ ప్రసవాలను ప్రోత్సహించాలి

## డిఎంహెచ్ ఓ డాక్టర్ ఏ. అప్పయ్య





**పరకాల ,డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి):**
జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్ల అధిక శాతం తగ్గించేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఆస్పత్రులు కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు.

మంగళవారం పరకాల పట్టణంలోని ఆయుష్ హాస్పిటల్ తిరుమల నర్సింగ్ హోమ్ సంతోష్ నర్సింగ్ హోమ్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆయన అనుమతుల ధరల పట్టికలు రికార్డులు ఎంటీపి కిట్లు అలాగే సిజేరియన్ ఆపరేషన్ల ఆడిట్‌ను పరిశీలించారు. ఆయుష్ హాస్పిటల్‌లో ఈ నెలలో జరిగిన 44 ప్రసవాల్లో 41 సిజేరియన్‌లు ఉండటం అందులో 22 తొలి గర్భిణులు ఉండటం ఆయన ఆందోళన వ్యక్తం చేసిన అంశాలు. తిరుమల నర్సింగ్ హోమ్‌లో 13 ప్రసవాల్లో 9 సిజేరియన్‌లు నమోదయ్యాయి. డాక్టర్లు పేర్కొన్న కారణాల్లో 'ఉమ్మనీరు పోవడం 'సిపిడి' ప్రధానంగా కనిపించాయని తెలిపారు. సహజ ప్రసవాలను ప్రోత్సహించేందుకు తొలి గర్భిణులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులను చర్చల్లో భాగస్వాములు చేయాలని డిఎంహెచ్ ఓ సూచించారు. సిజేరియన్ వల్ల కలిగే సమస్యలు సహజ ప్రసవాల ప్రయోజనాలను వివరించడం ద్వారా అవగాహన పెంచాలని సూచించారు. తనిఖీలలో స్టాటిస్టికల్ ఆఫీసర్ జి. ప్రసన్నకుమార్, మురళి పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్

## ఎన్నికల ఏర్పాట్లను తెలిపిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**
హనుమకొండ జిల్లాలోని మొదటి విడతలో భాగంగా మూడు మండలాల్లో ఈ నెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఇతర అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలు నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు, సెంట్రల్ జోన్ డీసీప దార కవిత, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై వివరాలు అడుగగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో ఉన్న మూడు మండలాల్లోని 64 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎన్నికల సిబ్బందికి మూడో ర్యాండమైజేషన్ కూడా పూర్తి చేసామని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. బుధవారం పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ పోలింగ్ సరళిని పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని, వారిని సమన్వయం చేసేందుకు వాట్సప్ గ్రూపును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు. హనుమకొండ కలెక్టరేట్ నుండి జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎన్నికల వ్యయ పరిశీలకులు దేవేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి):**
పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఏన్నికలను సజావుగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి




విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి వుంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండాల చూసుకోవాలని, ఏద్కెన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పొలింగ్ సమయంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు వున్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం వుండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలుపాల్గోన్నారు.

# ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ: డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**



గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు ఈరోజు (డిసెంబర్ 9వ తేది) సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారము ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాలంలో ఇతర ప్రదేశాల నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

# వెంకటేశ్వర్లపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

## కత్తెర గుర్తుకు ఓటెయ్యండి మహేందర్ రెడ్డిని గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీపై చల్లా ధర్మారెడ్డి విమర్శలు

**పరకాల,డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి):**



నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల మహేందర్ రెడ్డి తరపున మంగళవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను మరోసారి మోసం చేసిందని విమర్శించారు. గ్రామాల్లో ఎన్నికల దృష్ట్యా మాత్రమే బతుకమ్మ చీరలను పంపిణీ చేసి, పట్టణాల్లో ఇవ్వకపోవడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపారని గుర్తుచేశారు. రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు లాభం ఏమీ కలగలేదని, గ్రామాభివృద్ధి కోరుకుంటే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి):**




హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు ఈ విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.